# పెళ్ళి చూపులు

రచన :
శ్రీమతి ఆదిభట్ల పద్మావతి.

సరేనమ్మా నీ ఇష్టం అటువైన వాళ్ళ ఇష్టం అన్నారతను చేసేది ఏదీ లేక ఉదయం బస్సులో వైజాగ్ బయలుదేరింది కవిత.

* * *

తొమ్మిది గంటలకి వైజాగ్ చేరి కాలేజీకి వెళ్ళిన కవిత తన స్నేహ బృందం చుట్టుముట్టారు. "ఏం అమ్మా తమరు క్లెవర్ స్టూడెంటనా వారం రోజులు కాలేజీకి ఎగనామం పెట్టారు" అన్నారు అందరూ ఒక్కసారి.

అది కాదర్రా చాలా పెద్ద కథ వుంది అది మీ అందరికీ సాయంత్రం మన రౌండ్ టేబిల్ దగ్గరకు రండి అక్కడ కథా కమామీషు విందురు గాని.

అదేమిటో వినాలని కుతూహలంగా వున్న వాళ్ళు ఎంత వేగిరం లాంగ్ బెల్ అవుతుందా అని ఎదురు చూడసాగారు.

సుచరితకి కూడా అసలు విషయం బోధపడక కవిత కళ్ళల్లోకి ప్రశ్నార్థకంగా చూస్తూ ఉండిపోయింది.

అంత తొందరగా వాళ్ళకి చెప్పటం ఇష్టంలేక తను యలమంచిలి నుండి వచ్చేముందు రోజే తన మిత్ర బృందానికి సుచరిత ద్వారా తెలియజేయాలని సుచరితకి ఒక సుదీర్ఘ లేఖ వ్రాసి పదిలంగా దాని తెచ్చింది అది వాళ్ళందరి ఎదుట చదవాలని.

బెల్ కొట్టడమే ఆలస్యం అయినట్లు ఎక్కడా ఒక నిముషం కూడా వేస్టు చేయకుండా సుచరిత ఇంటి డాబా పైకను రౌంటు టేబిల్ దగ్గర అంటే రోజూ వాళ్ళు కూర్చునే కర్ణేక స్తంభం దగ్గర చేరారు.

ఇదిగో కవితా నేనొచ్చేవరకూ నీ వేమీనా చెప్పేవా నీకూ నాకూ సరి అని ఇంకా ఏవో చెప్పబోయే సుచరిత నోటికి తన చేయి అడ్డం పెడుతూ "తల్లీ సుచీ మనది ఆడజన్మ మన మందరం ఎల్లకాలం ఒక్క దగ్గర ఉండడం జరగదు. ఎప్పుడో ఒకప్పుడు విడిపోతాం. మీ బావ వచ్చి నీకు మూడు ముళ్ళు వేయగానే నా పని సరి ఎలాగు సరి అలాగే నా సంగతి అని ఫక్కున నవ్వేసింది. అది అర్థంకాని వాళ్ళు కవిత ఆ మాటలకి ఎందుకు నవ్విందో చెప్పమని ముందికి వెనక్కి చెయ్యి పట్టి లాగసాగారు.

ఉండండర్రా మరినా గొంతుక ఆరిపోయింది నవ్వి నవ్వి సుచరిత ఏదేనా నా గొంతుకలో పోసేక అప్పుడు ముఖ్య విషయం ప్రారంభం.

అయితే నేనొచ్చేవరకూ తప్పకుండా ఆగుతావని ధైర్యం అని "అక్కడ నుండి వెళ్ళాలని లేక రెండడుగులు మెట్లవరకూ వేసి" గోపీ గోపీ అని ప్యూన్ని కేక వేసింది.

సుచరిత పిలుపుకి క్షణంలో పైకి వచ్చాడు అతను

---

కాంపౌండులో ఉన్న పూల మొక్కల మధ్య నిలబడి ఏదో ఆలోచిస్తుంది.

ఇంతలో శశి పరుగెత్తుకొచ్చింది.

ఆ సమయంలో శశి రావడంతో భవానికి మనస్సంతో కుదుట పడింది.

ఎందుకంటే తన ఆశయాలతో ఆమె ఏకీభవిస్తుందని-

నిజం చెప్పాలంటే తను నటి కావడానికి శశే దారి చూపించింది.

తన తల్లి, తండ్రులు తన ఆశయాలకు భిన్నంగా ఉన్నారని చెబితే శశి ఆలోచించి ఏదైనా కొత్త దారి చూపెడుతుందేమో ననుకుంది.

"ఏం భవానీ, మధ్యాహ్నం మా ఇంటికొస్తా నన్నావుగా." అంది శశి.

"వంట్లో బాగుండలేదు శశీ." అని చెప్పి అక్కడున్న ఒక పూలచెట్టు ఆకును తెంపింది భవాని.

(సశేషం)

ఎందుకు పిలిచిందో అర్థంచేసుకొని ట్రేలో కాఫీ తీసి పప్పు పకోడి బాదుషాలను పట్టుకొని.

అది మిత్ర బృందానికి అందిస్తూ ఏ అమ్మాయిలూ మీకెంత ఆలస్యంగా వుంటే అంతసేపు మనస్సు తప్పున్నలో చంపుతుంది ఈ కవయిత్రి అన్నాది చిలిపిగా కవిత కళ్ళల్లోకి చూస్తూ సుచరిత.

లేవడమే ఆలస్యం అయినట్లు టిఫిన్ చేసి కాఫీ తాగేసారు.

వన్, టూ, త్రీ అంది సుచరిత.

సుచరిత నోట్లోంచి త్రీ అన్న శబ్దం రాకుండానే పుస్తకంలో పెట్టిన లెటర్‌ని వాళ్ళందరూ చదాగ్గా ఉండగా సుచరిత ఒడిలో పడేసి వాళ్ళ కందకుండా ఒక్క గెంతు గెంతి క్రింద తన గదిలోకి వెళ్ళి తలుపు గడియపెట్టి మంచం మీద బోర్లా పడుకొని అద్దంలో తన ప్రతిబింబంతో కబుర్లు చెప్పకో సాగింది.

పారిపోతున్న కవితను పట్టుకోవటం వాళ్ళకి సాధ్యం కాలేదు తన ఒడిలో పడేసిన కాగితం విప్పింది సుచరిత.

అంతా సుచరిత చుట్టేసారు. "ఉండండర్రా నేను చదువుతాను మీరు వినండి" అంది సుచరిత.

"సరే అలాగే కానీ మరి తొందరగా." అని నిశ్శబ్దంగా కూర్చున్నారు.

డియర్! సుచీ నీ ప్రియాతి ప్రియమైన కవిత వ్రాయునది - ఇందరి విషయమును మన మిత్ర బృందానికి అనగా లలిత, లక్ష్మి, శాంతి వీళ్ళకి కూడ తెలియజేయు వలసిన బాధ్యత నీపై ఉన్నది నా ఇన్నాళ్ళ ఇంటర్వ్యూలలో నేను ఈనాడు నెగ్గానని చెప్పడానికి నాకు మాటలు చాలకుండా వున్నాయి. నాకు టెలిగ్రాం రావటం నేను వెళ్ళటం పెళ్ళి కొడుకు తప్ప మిగతా వాళ్ళందరూ వచ్చారని అతగాడు రాలేదని మీ అందరికీ చెప్పాను. అతను ఈ ఊరిలో నే ఉద్యోగం చేస్తున్నారు. నన్ను రోజూ చూసేవారట అతను క్రిందటి ఆదివారం వచ్చి చూసుకున్నారు. అతనెవరో కాదు సుచీ నీకు బాగా పరిచయం వున్న వ్యక్తి. వాళ్ళ అన్నయ్య స్నేహితుడు నన్ను తప్ప మరెవరినీ చేసుకోవడం ఇష్టం లేక క్రితం సారి వాళ్ళ అమ్మగారితోను వాళ్ళ సిస్టర్ తోను ఇంకో అమ్మాయి అనుకొని రాలేదుట అతనెవరో చెప్పుకో చూద్దాం వచ్చే నెల పదవ తేదీ నా మేరేజ్ మీరందరూ తప్పక రావలెను.

ఇట్లు

నీ ప్రియాతి ప్రియమైన స్నేహితురాలు
మీ అన్నయ్య స్నేహితునికి
సహధర్మచారిగా మారబోయే
నీ కవిత.

ఎవరు సుచరితా మీ అన్నయ్య స్నేహితుడు అంది లక్ష్మి.

అతడెవరో ఎక్కువసేపు ఆలోచించ అక్కర లేకుండానే "అమ్మ దొంగా కొట్టావు ఛాన్స సుధీరా ఇంకా ఎవరో ఏ ముక్కు మొఖం తెలియని వాడో వచ్చి మా కవితా లతను ఎత్తుకొని పోతాడని అనుకున్నా ఉండు నీ పని చెపుతా" అని లేచి నిలబడుతూ.

మిగతా ముగ్గురు అదేం అర్థంకాక సుచరితతో పాటు లేచి ఆమెనే అనుసరించారు. కవిత గది దగ్గర కొచ్చిన సుచరిత "అమ్మా కవితా సుధీర్ గారూ తలుపు తెరుస్తారా నీకు కాబోయే ఆ అదృశ్య వ్యక్తి పేరు తెలిసిపోయిందని విచారిస్తున్నావా? ఆ వ్యక్తిని కూడా తెలుసుకుని వ్రాసావుగా ఈరోజు సాయంత్రం ఉడ్ బీ హూమ్‌కి వెళదామా వస్తావా" అని తలుపు దగ్గరే పరిహాసాలాడ సాగింది సుచరిత.

నీకు అంతగా వెళ్ళాలని కోరికగా ఉంటే వెళ్ళమ్మా తల్లీ నాకు ఏం తొందరగా లేదు నేను పదవ తేదీ వరకూ ఆగి అతని కోసం ఎదురు చూడగలను నా హేబిట్సు తెలుసుగా? సినిమాలలో లాగ నాకే కొంత కాలం తిరిగిన తరువాత చేసుకోవాలని లేదు నీకంత కోరికగా ఉంటే మీ వాడికి టెలిగ్రాం ఇస్తాను.

వచ్చేక ఇద్దరూ కలిసి దూయట్సు పాడుకొని తిరిగేసి వెళ్ళి పోతుకొండి. అప్పుడు ఒకరంటే ఒకరికి విరక్తి వచ్చేస్తుంది. ఎడ మొఖం పెడ మొఖాలు పెట్టుకొని కూర్చోవచ్చు. తలుపు తెరుస్తే మీ నలుగురూ అంత మర్యాదగా నిలబడతారా నన్ను ఒక ఆట ఆడించి వదలరా ఈ రోజు! ఇంతే సంగతులు.'' అని తలుపుకి జారి నిలబడే సమాధానం ఇచ్చింది కవిత.

ఆ...హా అలాగా చూద్దాం తమరు ఎంతసేపు తలుపు తెరవకుండా ఆ గదిలో ఉంటారో చూస్తాంగా? ఏమర్రా! మీకు తొందరగా పోవాలని ఉంటే పొండి లేకన్నారా తను తెరిచేదాకా చూద్దాం అంటే ఇక్కడే కూర్చుందా అని అంటూ తలుపు దగ్గరే చతికిలబడి పోయింది సుచరిత తలుపు దగ్గర అడ్డంగా.

ఏమమ్మా - లోపల వుండేమాత్రం నిజని వట్టించ లేమా మేము ఇపుడు వెళ్ళమే వెళ్ళం అని వాళ్లు కూడా సుచరిత ప్రక్కనే చతికిలబడి పోయాడు.

పాడండర్రా నాతో కలిసి ''మా కవితమ్మ పెళ్ళి కూతురాయెనే మా సుధీర్ పెళ్ళికొడుకాయనే.'' అని చప్పట్లు కొడుతూ సుచరితతో కలసి మిగతా ముగ్గురూ పాడసాగారు.

అప్పుడే లోపలికి వస్తున్న సుధీర్ వాళ్ళని చూడ గానే వస్తున్న నవ్వుని నోటికి కర్చీఫ్ అడ్డుగా పెట్టుకొని బూట్లు చప్పుడు కాకుండా అక్కడే వున్న స్థంబం వెనక్కి నిలబడ్డాడు.

వాళ్ళ అల్లరి చేష్టలకి కోపం పట్టలేని కవిత ధబాలున తలుపు తెరిచేసరికి వెనక్కి పడిపోయింది. సుచరిత ఆమె మీద మిగతా ముగ్గురూ పడిపోయేసరికి ''ఇప్పు డెవరికమ్మా పెళ్ళి జరిగింది'' అని చప్పట్లు కొడుతూ చెయ్యి అందించి సుచరితను లేవదీస్తూ 'మా సుచరిత పెండ్లికూతురాయెనే మా రమేష్ పెండ్లి కొడుకాయెనే'' అని పాడసాగింది కవిత.

తన చేతిలో బిగుసుకున్న కవిత చేతిని వదలకుండా గట్టిగా పట్టుకొని రెండో చేతిని కూడా అందుకొని ''అమ్మ దొంగా దొరికావు నేను నీ పాటకేం ఉడుక్కును


TRADE MARK
PANJU TEX
సాంటితేని పంజుటెక్స్
పెటెక్స్ హీరో
హాంక్‌కాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుప్పూరు-638602.

లేనుగాని మా కవితమ్మ పెండ్లి కొడుకాయెనే మా సుధీర్ పెండ్లికొడుకాయెనే' అని గిరగిరా త్రిప్పి మరీ విడిచి. పెట్టింది అలా విడిచి పెట్టడంలో తూలి పడ బోయి అక్కడే ఉన్న స్థంబాన్ని గట్టిగా పట్టుకో బోయింది అంతకు ముందే సుధీర్ స్థంబం దగ్గర ఉండడం చేత అతని గట్టిగా పట్టేసుకుంది ఆమె పడి పోకుండా ఆమె నడుం చుట్టూ తన రెండు చేతులు వేసి గట్టిగా పట్టుకున్నాడు. అలా పట్టుకోవడంలో ఇద్దరూ చాలా దగ్గర అయిపోయారు. కవితా సుధీర్లు అతన్ని చూడగానే మిగతా ముగ్గురికి సిగ్గు ముంచుకొచ్చి తలలు వాల్చేసుకున్నారు.

వాళ్ళిద్దరినీ అలా చూసిన సుచరితకి నవ్వు ఆగలేక అయిందా అమ్మాయిగారి పని అని గట్టిగా చప్పట్లు కొట్టింది.

''నే నొచ్చి ఓ పావుగంట అయింది నా రాకను మీ మిత్రబృందం గమనించే స్థితిలో లేదు,'' అన్నాడు నవ్వుతూ సుధీర్.

అతనే సుధీర్ అని తెలుసుకున్న లక్ష్మి, కాంతి, లలిత '.కవితా సుధీర్ గారూ తమరు చూపించక పోయినా చూసేసాం మీ ఉడ్ బీని అని అంటున్న వాళ్ళ మాటలకి అక్కడనుండి పారిపోవాలని అను కున్న కవిక ప్రయత్నం వ్యర్థం అయిపోయింది. సుచరిత తనచేతి గట్టిగా పట్టుకోవడం చేత.

''మేం వెళతాం కవితా, మీ ఏకాంతం భంగపర

చడం ఇష్టంలేదు మాకు" అని లలిత ముందుకి నడిచింది. మిగతా ఇద్దరూ లలితను అనుసరించారు.

మరి నేనెందుకని లోపలికిపోయి కాఫీ తెస్తాను మీ శ్రీ వారికి అంది సుచరిత నవ్వుతూ.

చచ్ నోరు ముయ్యి ముందు నీకేం వెళ్ళక్కరలేదు. గోపీ తెస్తాడు.

"గోపి... ఏ గోపి" అనిపించింది కవిత.

"వాడు కాఫీ తెచ్చేలోగా రండి మా కవిత రూమ్‌లో కూర్చుందాం" అని గదిలోకి దారి తీసింది సుచరిత ఆమె వెనుకే వెళ్ళారు కవిత సుధీర్.

సోఫాలో కూర్చున్నాడు సుధీర్. అతనికి ఎదురుగా మంచం మీద కూర్చున్నారు, కవిత సుచరిత.

"ఏమిటండీ సుధీర్‌గారు మీరు చాలా అన్యాయం చేసారు" మా కవితను.

"ఏం నేనేం చేసాను," అన్నాడు తృళ్ళిపడ్డ సుధీర్.

అదేం ఏమీ ఎరగనట్లు అడుగుతారే? మా కవితను అంతలా ప్రేమించిన మీరు తనని తప్ప మరెవరినీ చేసుకోకూడదని అనుకున్న మీరు క్రితంసారి కవితను తీసుకొని నేను యలమంచిలి వచ్చినపుడు మీరు రావడం మానేసి మీ అమ్మగారిని మీ సిస్టర్‌ని పంపించారుట అప్పుడే మీరొచ్చి వుంటే ఈ పాటికి ఎంచక్కా నేను మీ అబ్బాయిని ఎత్తుకొనే దాన్ని కదా" అంది సుచరిత.

"అప్పుడు చూడడానికి వెళ్ళేది ఈమెనని తెలిస్తే ఇంతసేపాకి చూసిన కొత్తే తాళి కట్టేసి ఉండేవాడి నేమో" అన్నాడు కవితవైపు కొంటెగా చూస్తూ. చచ్ ఏమిటా మాటలు సుచీ ముందు నీ నోరు అదుపులో వుంటుందో ఉండదో నాకు చెప్పలేక పోతే నీ నాలిక కత్తిరించి పారేస్తాను జాగ్రత్త. కృతిమించి రాగాన పడుతోంది నీ వ్యవహారం" అని ఒకటి వేసింది సుచరిత మీద.

అబ్బా ఎంత దెబ్బ వేసావే తల్లీ? తల్లీ నీ పుణ్యం ఉంటుంది నా నాలిక కరిచి పుణ్యం కట్టుకోకు అంత పని మాత్రం చెయ్యకు నా మాటలకే పాపం మా బావ ఉబ్బి తబ్బిబ్బు అయి మరీ నన్ను పెళ్ళి చేసుకుంటావని ఎంత తొందరగా తన కోర్చి అయిపోతుందా అని కలలు కంటున్నాడా నీ పుణ్యాన! నన్ను మూగదాన్ని చేసి వదలి పెట్టకు వస్తా టాటా అంటూ కవిత చేతికి అందకుండా అక్కడనుంచి తుర్రుమని బయటకొచ్చి తలుపు గడియ వేసేసింది.

ఏ కొంటెపిల్లా ముందు తలుపు తెరుస్తావా లేదా అని తలుపు దగ్గరకొచ్చి తలుపు గ్రుద్దసాగింది.

తీయబడదుగాని వివాహానికి ముందు ఏకాంతా ఇకే పాలు ఉంటే మాట్లాడుకోమని ఫ్రీగా వదిలిపెడితే ఏమిటా వెంపలు ఎత్తి పోవడం ఈ నేమీ మాటలు విననులే. నేను మార్కెట్టుకి వెళుతున్నా పూలదండలు తేవడానికి అమ్మా నాన్నగారుకూడా ఊళ్ళో లేరు మీదే రాజ్యం కానీ నేను వచ్చేసరికి మాత్రం మీరు రడీగా ఉండాలి. ముందు నా చేత్తో సినిమా పెళ్ళి జరిపించేస్తాను. అదే దండలు మార్చుకోవడం తరువాత మీ నాన్నగారు చేసినాకా మీ రిద్దరూ దూరంగా పాడుకోవడం పార్కులు చుట్టూ తిరగడం అదీను. ఆ మూడు ముళ్లూ పడ్డాక అమ్మాయిగారూ తమరు సంసార బండీలాగాలా అప్పుడే ఓ సరదాలు, షికారులు కుదరవు ఎందుకో తెలుసా అప్పుడు మీ సంతానం పూరుకోదు. వస్తా. టా—టా

ఎంత పెంకి! ఉండు ఇప్పుడు నాకు చెప్పకన్నీ నీ కత చేయించకపోతే నా పేరు కవితే కాదు నీ పని పట్టడం ఎంతసేపు.

ఏం ఎందుకంత కోపం మీ ఫ్రెండు చెప్పిన దాంట్లో అబద్ధం ఏం లేదుగా ఇంకా మన పెళ్ళికి మధ్య పది రోజులు వున్నాయి. ఇంకా ఇన్ని రోజులు నేను ఎలా ఓపిక పట్టాలా అని అనుకుంటూ వుంటే సుచరిత మనకి మంచి అవకాశం కలిగించింది. దానికోసం ఎవరేనా మతి పోగొట్టుకుంటారా అని కవిత నడుం చుట్టూ తన నడుం చేతులూ వేసి బంధించాడు సుధీర్. అతని చేతులను

విడిపించుకుంటూ "వివాహానికి ముందు ఏ స్త్రీ పురుషుని ఉద్రేకాలకి లోను కాకూడదని నా అభిప్రాయం స్త్రీ స్పర్శ పురుషునికి పురుషుని స్పర్శ స్త్రీకి తగిలితే ఇద్దరూ ఉద్రేకాలకి లోనైపోతారు. అందుకే ఏకాంతాన్ని కలిగించ కూడదని. ఈ పెంకిపిల్లవల్ల నా ఇన్నాళ్ళ పవిత్రతని ఈ కొద్దిరోజుల్లోనే కోల్పోకూడదని నా బాధ. ఏ సమయంలో ఏమవుతామో తెలీదు. ఇలా నేనన్నానని మీరు మరోలా అర్థం చేసుకొని భావించకూడదని నా ప్రార్థన" అంది సుధీర్ కళ్ళల్లోకి చూస్తూ.

అందరు స్త్రీలు నీలాంటి ఏక చిత్త మనోభావాలతో వుంటే ఈ పవిత్ర భారత భూమిమీద వున్న స్త్రీలందరూ కూడా పవిత్రులై వుండేవారు కదా కవితా! మరి నీ కోరిక తీరినట్లేగా మన వివాహానికి ముహూర్తం పెట్టేసారుగా భూమాకాశాలు ఏకమైనా నా నుండి నిన్ను ఎవ్వరూ వేరుచేయలేరు. ఇన్నాళ్ళ నా కలల సుందరి నా కనుల ఎదుట నా చేతుల మధ్య చిక్కుకున్నాది కదా ఎవరేనా విడదీయగలరా! నీ భావాలు నా భావాలు ఒకటి కాబట్టే మనం ఇద్దరం భార్యా భర్తలం అవుతున్నాం నేను మట్టుకి స్థిరత్వాన్ని కోల్పోయే అంతటి చంచల హృదయుడ్ని కాను. అని ఆమె చేయి పట్టి సోఫా దగ్గరకు తీసుకొని వెళ్ళాడు సుధీర్.

పూలదండలు పట్టుకొని వచ్చిన సుచరిత "అయ్యో పాపం మా సుధీర్‌గారిని అలా ఒంటరిగా సోఫాలో విడిచి ఈ తలుపు పట్టుకొని వేలాడుతున్నావేమిటి?"

"నీ పరిహాసాలకేం చాలుగాని యేమిటా తొందర అడక్కుండా పోల్చకుండా ఎవరు తెమ్మన్నాడీ దండలు" అంది సుచరిత చేతిలో దండలు చూస్తూ కవిత. అబ్బా ఎందుకమ్మా అంత కోపం ఒకటి తా మేరేవ్, రెండు అదృష్టం వండి ప్రేమించిన వాడే. తండ్రి గాలానికి దొరికిన వరుడు ఎటు నుండి చూసినా ఇక గాడు తమరికోసం పుట్టారని తెలుస్తోంది. ఇంత మూడత సంగతి ముందు మీ ఇద్దరినీ వధూవరులను చేయాలి. ఎందుకో తెలుసా ఇటు నా స్నేహితురాలివి అటు మా అన్నయ్య స్నేహితుడు. ఇప్పుడుగాని అన్నయ్య ఇక్కడ వుంటే ఇలా వదలిపెట్టేవాడా ఈ పాటికి మీ పెళ్ళి చేసి మరీ వదిలేసేవాడు. ఊ! సుధీర్ గారు ముందు మీరే మా కవితను చూసి నిద్రాహారాల్ని మానేసారు, కనుక ఈ దండను మా కవిత కంఠాన్ని అలంకరించారంటే మనస్సు తాపి పడుతుంది అని అతనికి ఒక దండం అందించి చూడమ్మ యీ కోపాన్ని తరువాత భోజనం చేద్దురుగాని నా పెళ్ళికి నీదే పెత్తనం తమరెట్లా చెపితే అట్లాగా చేసుకుంటాను ముందు ఈ దండం పట్టుకో, నే చెప్పినట్టు చేయకపోతే" అని కవితకి యే మాటంటే భయమో ఆ ఆయుధాన్ని ఉపయోగించబోయింది. నీకూ నాకూ అని యింకా ఏదో అనబోతూ వుంటే తన చేతితో సున్నితంగా సుచరిత నోటిని "మూస్తూ ఆ మాట మాత్రం అనేకే తల్లీ నిన్ను నన్ను మనుష్యులుగా ఎవరేనా వేరు చేసినా మన మనస్సులను మాత్రం ఎవరూ వేరు చేయలేరు నువ్వు చెప్పినట్లే చేస్తాగా," అంది కవిత.

సుచరిత దుడుకు తనానికి ముసిముసిపోతూ "ఇదిగో సుచరితా ఆ జన్మాంతరం నీకు ఋణపడి వుంటాను నీ మాట ప్రకారం నడిపిస్తున్న ఈ పెంకిపిల్లని నీ ఈ ఉపకారానికి" అని అంటూ కవిత మెడలో దండ వేస్తూన్న సుధీర్‌ని చూసి సిగ్గుపడుతూ తనని ఒక బొమ్మని చేసి ఆడిస్తున్నారన్న ఉడుకుమోతుతనంతో "ఉండండి ఉండి ముందు మీ ఇద్దరి పని పడతాను" అని తలదించుకొని సుధీర్ మెడలో దండ వేసింది.

"అప్పుడు చెపుతే నేం చెప్పకపోతే నేం! చెప్పక పోయే ముందు నీ పని పట్టాంగా" అని అక్కడే ఉన్న రేడియోగ్రామ్ ఆన్ చేసింది సుచరిత. "కళ్ళలో పెళ్ళి పందిరి కనపడసాగే పల్లకీలోన ఊరేగే ముహూర్తం మదిలో కదలాడే" అన్నపాట దాంట్లోంచి రాగానే ఇద్దరి కళ్ళల్లోకి ఒకరు చూసుకోసాగారు రాబోవు ముహూర్తం కోసం అక్కడ సుచరిత ఉందన్న మాట మరిచిపోయి.

(ఈ కథ గత సంచిక కథాంజలి)

— సమాప్తం :—